# దీక్షితులవారి అల్లుడు

పణుతుల రామచంద్రయ్య

ఆ రోజుల్లో అనేక రాజాస్థానాలలో ఉన్న దిగ్గజాలవంటి పండితులంతా దీక్షితులవారికి దాసోహమన్నవాళ్ళే. ఏ ఒక్క పండితుడుకూడా ఆయన పాండిత్య ప్రతిభముందు నిలువగలిగిన పాపాన పోలేదు. ఆయనకో కూతురుంది. ఆమె పేరు విద్యావతి. కుమార్తెకు పెట్టిన పేరు నిరర్థకం కాకుండా, చిన్న వయస్సులోనే ఆమెకు సకల శాస్త్రాలూ నేర్పి తనంతటిదాన్నిగా తయారు చేశాడు దీక్షితులు. క్రమేపీ విద్యావతి కీర్తికూడా రాజ్యవ్యాప్తం కాసాగింది.

యుక్తవయస్సు రాగానే విద్యావతికి పెళ్ళయింది. పెండ్లి లాంఛనాలూ, వేడుకలూ పూర్తయినాక, భార్యను తీసుకొని వూరికి ప్రయాణమైనాడు కొత్తల్లుడు. దీక్షితులుండే పట్టణంనుంచి పెళ్లికొడుకు వూరు చాలా దూరం. ఆ వూరికి వెళ్ళాలంటే మధ్యలో నాలుగైదు మజిలీలైనా చెయ్యాలి. ఆలాగే పెళ్ళివారుకూడా బండ్లలో ప్రయాణం చేస్తూ దారిలో ఒకవనంలో మజిలీ చేసి, విశ్రాంతి తీసుకున్నారు.

పెళ్ళికొడుకూ పెళ్లి కూతురూ ఒక మోదుగు చెట్టుకింద కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు అల్లుడు సుందరభట్టు మంచి అందమయిన యువకుడే. బంగారానికి పరిమళమబ్బినట్లు ఎంతో బుద్ధిమంతుడు కూడాను. అయితే, ఉన్నలోపమల్లా అతడు విద్యావంతుడు కాకపోవటమే. బొత్తిగా అక్షరాస్యతే లేదు పాపం! అతడు తనభార్య గొప్ప విద్వన్మూర్తి అయినందుకు ఓ చెంప మురిసిపోతూ, తన నిరక్షరాస్యతను తల్చుకొని ఓ చెంప కుమిలిపోతున్నాడు.

ఆ మాటా ఈ మాటా చెపుతున్న సుందరభట్టు ఒక్కసారి పైకిచూచి, "విద్యా! ఆ మోదుగుపూలుచూడు, ఎంత అందంగా వున్నాయో!" అన్నాడు భార్యతో. విద్యావతి మాట్లాడలేదు.

"ఏం విద్యా, మాట్లాడవు? నీకా పూలు అందంగా కనిపించటంలేదా? బహుశా వాటికి మంచి వాసన లేదని కాబోలు నీవుద్దేశ్యం! అయితేనేంగాక, నిండుగా విడిగి, పెద్దవైన ఎర్రటి రెక్కలతో, అవి చూడటానికి చాలా సొంపుగా లేవూ?" అన్నాడతడు.

ఈ మాటకు జవాబుగా విద్యావతి.

"రూపయౌవన సంపన్నం
విశాల కుల సంభవం
విద్యా సంస్కార సంహీనం
పలాశ కుసుమం వృథా"


అంది.

పాపం, బొత్తిగా విద్యాహీనుడయిన సుందరభట్టుకు ఈ శ్లోకానికి అర్థమేమిటో కూడా స్ఫురించక బుర్రగోక్కుంటూ వుండిపోయాడు. అది కనిపెట్టి విద్యావతి, "అంటే... మంచి రూపమూ, నిండు యౌవనమూ వున్నా, గొప్ప వంశంలో జన్మించినా, విద్యా, సంస్కారమూ లోపించి అవి నిరర్థకమైనట్లే. మోదుగు పూలు కూడా అంత సొంపుగా వున్నప్పటికీ నిరర్థకమే" అని విడమర్చి చెప్పింది.

విద్యావతి చెబుతున్న ఒక్కొక్కమాటా సుందరభట్టుకు వసాశాని కంటుతోంది. విద్యావతి శ్లోకం పూర్తి చెయ్యటమేమిటి, అతడు పై పంచె దులిపి బుజాన వేసుకుని లేచిపోవడ మేమిటి ఒకేసారి జరిగాయి. అతడు నేరుగా వెళ్ళి మరో చెట్టుకింద కూర్చోలేదు. వెనక్కి తిరక్కుండా నడక సాగించాడు. విద్యావతి మీద అతడి కేలాంటి కోపమూ లేదు. తన నిరక్షరాస్యతను చింతగించుకోగల శక్తి అతడికిప్పుడు కలిగింది.

కొన్నిదినాలకు సుందరభట్టు ఒక మహానగరం చేరుకున్నాడు. నగరంలోకి వెళ్ళాక కాని అది కాశీ అని అతనికి తెలియలేదు. తెలిశాక బ్రహ్మానందభరితుడయ్యాడు.

సుందరభట్టు కాశీలో ఒక పండితుడివద్ద శుశ్రూష మొదలుపెట్టాడు.



ఢిల్లీలో ఇటీవల జరిగిన "భారతదర్శనం" చిత్రకళా ప్రదర్శనం.

వివాహితుడైనా బ్రహ్మచారివలె నియమంగా వినయంగా నడుచుకొంటూ ఓం ప్రథమంగా చదువు ప్రారంభించాడు. ఆ నాటి నుంచీ మరో ధ్యాస లేకుండా తదేకదీక్షతో విద్యాభ్యాసం చేశాడు. భాష తెలుసుకున్నాడు. వ్యాకరణం పూర్తిచేశాడు. శతకాలు వల్లె వేశాడు. అన్ని శాస్త్రాలూ చదువుకొన్నాడు. ఈ విధంగా పది సంవత్సరాలు ఆ పండితుడివద్ద వుండి సకలమైన విద్యలూ గ్రహించాడు సుందరభట్టు. తుదకొక రోజున అతడు గురువుగారికి సాష్టాంగపడి, ఆయనకు వీడ్కోలు చెప్పి స్వగ్రామానికి బయలుదేరాడు.

బయలుదేరినవాడు సూటిగా వచ్చెయ్యలేదు. మార్గంలో వున్న ప్రతినగరంలోనూ 'విద్యావల్లభు'డనే పేరుతో విద్వత్ సభలు చేస్తున్నాడు. ఆయా నగరాల్లో, రాజాస్థానాల్లో వున్న పండితులందరినీ ఓడించి వారివద్ద విజయపత్రికలు తీసుకుంటూ వస్తున్నాడు. ఇలా, సుందరభట్టు స్వగ్రామానికి వచ్చేసరికి అతనికీర్తి 'విద్యావల్లభు'డనే పేరుతో అతనికంటె ముందే ఆ ఊరికి చేరుకొంది.

స్వగ్రామంలో కూడా సుందరభట్టు విద్వత్సభ ఏర్పాటుచేశాడు. భర్తకు దూరమయినప్పటినుంచీ అత్తవారింట్లోనే వుంటున్న విద్యావతి కూడా ఆ సభకు వచ్చింది. తన్నెదుర్కొన్న పండితులనందరినీ వాదంలో ఉక్కిరి బిక్కిరిచేసి ఓడించేశాడు సుందరభట్టు. చివరకి విద్యావతి వాదం చెయ్యటానికి నిలబడింది. సుందరభట్టు విద్యావతిని గుర్తించగలిగాడు. కాని అతనికి మునుపటికన్న గంభీరరూప మేర్పడి వుండటంవల్లా, ఇందుకుతోడు అతడు 'విద్యావల్లభు'డనే మారు పేరుతో వుండటంవల్లా విద్యావతి అతణ్ని గుర్తించలేకపోయింది.

ఏ పండితుడు కూడా వాదించ

## ★ దీక్షితులవారి అల్లుడు ★

నంత సేపు విద్యావతిసుందరభట్టుతో వాదించింది. కాని చివరకు ఆమె కూడా అతని వాదంముందు తల వంచక తప్పలేదు. సుందరభట్టుకు విజయ పత్రిక ఇవ్వబడిన తర్వాత ఆమె ఆయనను తనయింటికి వచ్చి ఆతిథ్యం స్వీకరించి పోవలసిందిగా ప్రార్థించింది. సుందరభట్టు ఒప్పుకున్నాడు.

తిరిగి ఇన్ని సంవత్సరాలకు — తన స్వంతయింటిలో, భార్య విద్యావతి స్వహస్తంతో వడ్డిస్తూంటే భోంచేస్తున్న సుందరభట్టుకు చారులో ఉప్పు తక్కువయింది. అతడు నంజుతూవుండటం గమనించి విద్యావతి "ఏం ఆచార్యా, నంజుతున్నారు? చారులో కొద్దిగా వుప్పు తక్కువగా వేసినట్టున్నాను—అదే కాబోలు!" అంది.

అందుకు జవాబుగా సుందరభట్టు తల పైకెత్తి, ఒక శ్లోకం చదివాడు. "సొంపుగావున్నా మోదుగుపూలు నిష్ప్రయోజనమైనట్లే; చారుపొడీ, ఇంగువా యిలాంటి వెన్ని వేసినా కొంచెం ఉప్పు తక్కువైతే చారు నిష్ప్రయోజనమే" అని ఆ శ్లోకానికి అర్థం. ఈ శ్లోకం వినగానే విద్యావతి భర్తను గుర్తించింది. వడ్డిస్తున్న పళ్లెం అక్కడే పెట్టేసి వచ్చి ఆమె భర్త పాదాలమీద వాలింది.

(42 వ పేజీ చూడండి)

'అనాసిన్'

నాలుగు మందులు గలది వైద్యుని ఔషధయోగమువంటిది

1. క్వినైన్ సల్ఫేట్ 2. ఫినాసిటిన్

3. కఫిన్ 4. అసిటిల్ సాలిసిలిక్ ఏసిడ్

'అనాసిన్'— గొప్ప బాధానివారిణి —వైజ్ఞానికంగా కూర్చబడిన నాలుగుమందులను గలిగియున్నది, అవి నరములముఖ్యస్థానములందు సంయుక్తచర్యను జరిపి, తలనొప్పులు, జలుబులు, జ్వరము, దంతబాధ, కండ నొప్పులనుండి రూఢిగా, సురక్షితమైన శీఘ్రవిముక్తిని గలిగించును. బాధానివారణకు 'అనాసిన్' కంటె అతివేగముగా పనిచేయునట్టిది మరేదీ లేదు. సేవించుటకు 'అనాసిన్' కంటె అతిసురక్షితమైనట్టిది మరేదీ లేదు. జ్ఞాపకముంచు కొనుడు! 'అనాసిన్' వైద్యుని ఔషధయోగము వంటిది. అది గుండెలకు హానిగాని కడుపు ఉబ్బరముగాని కలిగించదు. 'అనాసిన్' లక్షలాది జనులకు బాధానివారణి ఎందుకనగా ప్రతివారున్ను 'అనాసిన్' ను కొనగలరు.

ఒక ప్యాకెట్ ధర 2 అణాలు మాత్రమే.

నాలుగు మందుల సూత్రమైన 'అనాసిన్' వాడుడు




V 61.

# ★ సాగరగర్భంలో సాహసయాత్ర ★

ఆ ప్రదేశంలో సముద్రంలో మునిగిపోయిన ఓడలెన్నెన్నో మా కళ్లబడ్డాయి.

జలాంతర్గామి న్యూఫౌండ్‌లాండ్ తీరం సమీపించినకొద్దీ మాకెన్నెన్నో కాడ్ చేపలు కనిపించాయి. కౌన్సెలు వాటికేసి చూస్తూ:

"ఎన్నివేల చేపలున్నాయో!" అన్నాడు.

"ఒక్కొక్క కాడ్ చేప కడుపులో ఎన్నెన్ని గుడ్లుంటాయో తెలుసునా?"

"అయిదు లక్షలు" అని సమాధానమిచ్చాడు కౌన్సెల్.

"కాదు! 1 కోటి పది లక్షలు!" అన్నాను.

"ఏమో! దగ్గరుండి లెక్కపెట్టేదాకా నేనది నమ్మలేను."

"ఒకసారి లెక్కపెట్టిచూస్తే నీకే తెలుస్తుంది." అన్నాను.

అనేక దేశాలనించి వచ్చిన ఓడలా ప్రాంతాలలో కాడ్ చేపలను వేటాడుతూంటాయి.

చిట్టచివరికి కౌన్సెలుకు నేను చెప్పినవన్నీ అంగీకరించక తప్పలేదు.

అలాగ కొంతసేపు గడిచేసరికి జలాంతర్గామి క్రమంగా ఆ ప్రాంతం విడిచిపెట్టి ఇంకా కొంత దూరం సాగిపోయింది.

తరవాత మా జలాంతర్గామి ఒక ప్రదేశానికి సమీపంగా వచ్చి దానిచుట్టూ ప్రదక్షిణం చెయ్యడం మొదలుపెట్టింది జలాంతర్గామి ఆ విధంగా ప్రదక్షిణం చెయ్యడానికి గల కారణమేమో నాకు తెలియలేదు. కెప్టెన్ నిమో స్వయంగా సముద్రపు లోతు మొదలైన విషయాలు పరిశీలిస్తున్నాడు.

ఆ మరునాడుకూడా మా జలాంతర్గామి అన్వేషణ యింకా అలాగే సాగింది.

దాన్నిబట్టి కెప్టెన్ నీమో ఏదో ప్రదేశం కోసం వెదుకుతున్నాడని అనుకొన్నాను.

అతడు కొంతసేపటికి జలాంతర్గామి టాపుమీదికి వచ్చాడు. చుట్టూ చూశాడు.

"అది సరీగా ఇక్కడే!" అన్నాడు.

తరవాత అతడు జలాంతర్గామి లోపలికి వెళ్లిపోయాడు. నామట్టుకు నాకు కెప్టెన్ నీమో చర్యల కంతు చిక్కలేదు.

నాటిలస్ క్రమక్రమంగా 418 నిలువుల లోతుకు దిగిపోయింది. విద్యుద్దీపాల కాంతులలో మా చుట్టూరా అరమైలు దూరందాకా అంతా విస్పష్టంగా కనిపించింది.

కొంతసేపటికి మా కా అఖాతంలో ఒకచోట నీడలాంటి ఓడ ఒకటి కనిపించింది. నెమ్మదిగా మా జలాంతర్గామి ఆ ఓడ దగ్గరికి వెళ్ళింది. కెప్టెన్ నీమో జలాంతర్గామి ఆ ఓడ దగ్గిరికి నడిపించుకుపోయాడు.

కెప్టెన్ రుద్ధకంఠంతో ఆ ఓడ చరిత్ర చెప్పడం మొదలుపెట్టారు. అందులోని నావికులు చాలారోజుల పాటు యుద్ధం చేశారట!

పాపం ఆ ఓడకు నడిసముద్రంలో ఆంగ్లేయ నౌకాదళాన్నెదుర్కోవలసిన అవస్థ పట్టింది. అది ఒకే ఒక ఫ్రెంచి ఓడ.

అయినా చెక్కు చెదరకుండా అది అలాగే చాలాసేపు యుద్ధం సాగించింది దానిలో అప్పటికింకా 350 గురు నావికులున్నారు. వారెవరు ఆంగ్లశత్రువులకు దాసోహమనడానికంగీకరించలేదు. అలాగే ఆ ఓడతోనే మునిగిపోయారట!

ఆనాడు జూన్ 1-వ తేదీ. సరీగా ఆ నాటితో ఆ ఓడ మునిగి 74 ఏండ్లయింది.

కెప్టెన్ నీమో ఎక్కడా తడుముకోకుండా ఆ ఓడచరిత్ర అంతా ఏకరువుపెడుతూంటే నాకు హఠాత్తుగా ఏదో స్ఫురించింది:

"నాకు జ్ఞాపకం వచ్చింది. ఆ నౌక పేరు "వాంగోర్" అదేనా దాని పేరు?" అన్నాను.

కెప్టెన్ నీమో ఆ ఓడకు సవినయంగా శాల్యూట్ చేశాడు.

"అవును! దాని పేరదే!" అన్నాడు. —ఇంకా ఉంది.

# దీక్షితులవారి అల్లుడు

(38 వ పేజీ తరువాయి)

"మీ దీక్షా, సంకల్పశుద్ధీ నే నానాడే గ్రహించాను. ప్రేరేపణ లేక నవసిపోతున్న మీ శక్తిని తిరిగి పొంగించటానికే ఆనాడు అలా అన్నాను. అలా అనటంలో నేను దేన్ని వాంఛించానో అది నెరవేరింది. సర్వజ్ఞులైన మీకు నేనేం చెప్పుకోగలను? దాసురాలివల్ల ఏదేనా నేరముంటే క్షమించండి" అన్నది. సుందరభట్టు ... కాదు, విద్యావల్లభుడు ప్రసన్నుడై నవ్వుతూ ఆమెను లేవదీశాడు. ★